ChimataMusic.com

# నాగమల్లివో.. తీగమల్లివో..

**చిత్రం: నాగమల్లి (1980)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

నాగమల్లివో.. తీగమల్లివో..
నీవే రాజకుమారీ..
నాగమల్లివో.. తీగమల్లివో..
నీవే రాజకుమారీ..

నవ్వులో యవ్వనం.. పువ్వులై విరియగా..
ఏదీ ఇంకొకసారీ..
నవ్వవే చంద్రచకోరీ!!

నాగమల్లినో.. తీగమల్లినో..
నీదే రాజకుమారీ..
నాగమల్లినో.. తీగమల్లినో..
నీదే రాజకుమారీ..

రాకతో జీవనం.. రాగమై పలుకగా..

ఏదీ ఇంకొకసారీ..

ముద్దుల మోహనమురళీ!!

నాగమల్లినో.. తీగమల్లినో..

నీదే రాజకుమారీ..

## చరణం 1:

మిన్నల్లే పాడు.. జాణల్లే ఆడు.. రసధునిపై నీవు నాలోనా..

ఊగాలీ రాగడోలా..

నీలో నాదాలు.. ఎన్నో విన్నాను.. పరువపు వేణువులీవేళా..

నువ్వే నా రాసలీల..

మేను వేణుపై నిలువరించగా..

అలిగిన అందెల సందడిలో..

నాగమల్లినో.. తీగమల్లినో..

నీదే రాజకుమారీ..

నాగమల్లివో.. తీగమల్లివో..

నీవే రాజకుమారీ..

రాకతో జీవనం.. రాగమై పలుకగా..

ఏదీ ఇంకొకసారీ..

ముద్దుల మోహనమురళీ!!

నాగమల్లివో.. తీగమల్లివో..

నీవే రాజకుమారీ..

**చరణం 2:**

నువ్వే నా ఈడు.. నవ్వే నా తోడు.. కలిసిన కాపురమీవేళా..

కావాలీ నవ్య హేళా..

నీలో అందాలు.. ఎన్నో గ్రంధాలు.. చదివిన వాడను ఈవేళా..

నువ్వే నా కావ్యమాలా..

పువ్వుపువ్వునా పులకరింతలే..

విరిసెను మన చిరునవ్వులలో..

నాగమల్లివో.. తీగమల్లివో..

నీవే రాజకుమారీ..

నాగమల్లినో.. తీగమల్లినో..

నీదే రాజకుమారీ..

నవ్వులో యవ్వనం.. పువ్వులై విరియగా..

ఏదీ ఇంకొకసారీ..

నవ్వవే చంద్రచకోరీ!!

నాగమల్లినో.. తీగమల్లినో..

నీదే రాజకుమారీ..

నీవే రాజకుమారీ..

నీదే రాజకుమారీ..

నీవే రాజకుమారీ..

నీదే రాజకుమారీ..